

నవభూమి హైదరాబాద్

18 మార్చి ,2025 మంగళవారం|పేజిలు:5

www.epaper.navabhoomi.in


# ఓట్ల కోసమే బీసీలు

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు:బీసీలను ఓట్ల కోసమే వాడుకుంది బీసీ రిజర్వేషన్ల అమలులో ఏనాడు చిత్తశుద్ధితో పనిచేయలేదు
- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ విమర్శ
- అసెంబ్లీలో మాట్లాడిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, పార్టీ విప్ కేపి వివేక్ నంద్



**హైదరాబాద్- మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంపై జరిగిన చర్చలో స్వతంత్రం లభించిన నాటి నుంచి వివిధ కమిషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం బీసీలను మోసం చేసిన తీరును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు బిఆర్ఎస్ పార్టీ తరపున మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును హడావిడిగా ప్రభుత్వం చర్చకు పెట్టేముందు అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది. ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి భాషపై సరిగా లేదని, వారి భాష పై తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ ను బిల్లుకు అన్ని పక్షాల నాయకులు ఆమోదం తెలిపి రాజ్యాంగ సవరణకై కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమోదింప చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీ రిజర్వేషన్లను 27 శాతం నుంచి 37 శాతానికి పెంచుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతికి పంపించడం జరిగింది. స్వతంత్ర భారతదేశంలో బీసీ రిజర్వేషన్ల పెంపుకై ఇప్పటికే కలిర్కర్ నేతృత్వంలో 1953లో కమిషన్ ఏర్పాటు చేసి దాని కాలం పరిమితి ముగిసిన తర్వాత 1955లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను బుట్ట ఆకలి చేయడం జరిగింది. అదేవిధంగా 1978 లో మండల్ కమిషన్ ను ఏర్పాటు చేసి నివేదికను సమర్పించే సమయానికి బీసీ రిజర్వేషన్లు అమలైతే దేశ విభజన జరుగుతుందని నాటి ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అభివర్ణించడం జరిగింది. అనంతరం 1993లో మండల కమిషన్ నివేదికలకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించగా నాటి నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు అమలుపరిచారు. ఇలా దేశ చరిత్రలో బీసీలను రాజకీయంగా ఓట్ల కోసమే వాడుకున్నారు గాని బీసీలకు చేసింది శూన్యం. ఇప్పుడు కూడా తెచ్చే బీసీ రిజర్వేషన్ల బిల్లులో రెండు భిన్నాభిప్రాయాలు తెలియజేస్తూ కమిషన్ తమ అభిప్రాయాలు తెలియజేయడం చూస్తుంటే ఇది న్యాయపరమైన చిక్కులను సృష్టించేలా ఉంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లును కేంద్రానికి పంపి ఆమోదింప చేయాలి. గతంలో బీసీల రిజర్వేషన్లపై మండల కమిషన్ ఏర్పాటు చేస్తే బిజెపి పార్టీ కమండల్ పేరుతో బీసీ రిజర్వేషన్లను నీరు కార్చింది. ఏది ఏమైనా ఈ బీసీ రిజర్వేషన్ల సవరిస్తూ కేంద్రానికి పంపించే బిల్లు ఆమోదం పొందాలన్నారు

## కోర్టు ఆదేశాలను ధిక్కరించి

# భవన నిర్మాణం

- అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన మిరియాల ప్రీతమ్
- అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేయాలి
- 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 17:** కోర్టు ఆదేశాలను ధిక్కరించి అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేయాలని కోరుతూ ప్రజావాణిలో జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లిలోని ఆదర్శనగర్ లో సర్వే నెంబర్ 58/1లో గల ప్లాట్ నెంబర్ 53లో మిరియాల ప్రీతం భవన నిర్మాణ అనుమతి తీసుకుని అందుకు విరుద్ధంగా నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్టిల్ట్, మూడు అంతస్తుల నిర్మాణం కోసం అనుమతి తీసుకొని అక్రమంగా సెల్లార్, అదనపు అంతస్తులు నిర్మించారని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణంపై కోర్టును ఆశ్రయించగా స్టేటస్ కో విధించినప్పటికీ నిర్మాణం చేపట్టి కోర్టు ధిక్కరణకు పాల్పడ్డాడని తెలిపారు. కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కింద ఫైల్ చేసినా పట్టించుకోకుండా బిల్డర్ నిర్మాణం చేశాడని కసిరెడ్డి భాస్కరరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సెల్లార్, అదనపు ఫ్లోర్లు నిర్మించడంతో పాటు 53 గజాలు అదనంగా కబ్జా చేశాడనే విషయం టౌన్ ప్లానింగ్ దర్యాప్తులో బయటపడినందున వెంటనే చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' డిమాండ్ చేసింది. హోటల్ పేరు పెట్టి హోటల్ నడపడంలేదని, కోర్టు కేసు దృష్ట్యా అలా నడుపుతున్నట్టు ఫేక్ హోటల్ సృష్టించాడని 'జనం కోసం' జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసింది. వెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మా ప్రభుత్వంపై

# నమ్మకం కలగాలి

- కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పాలనపై పట్టున్నట్లా.. ప్రతిపక్షాలను నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్నిటినీ సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే తమ విధానం తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని
- సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగం



**హైదరాబాద్, మార్చి 17:** తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారని.. కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారులను తొలగించి.. బదిలీలు చేస్తేనే.. పరిపాలనపై పట్టు సాధించినట్లా అని ప్రతిపక్షాలను ఆయన నిలదీశారు. అన్నింటిని సరిదిదు కుంటూ వెళ్లడమే తన విధానమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వంపై అందరికీ నమ్మకం కలిగించడమే తమ లక్ష్యమని ఆయన కుండ బద్దలు కొట్టారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.6 వేల కోట్లతో ఈ పథకం చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు సాయంగా ఉంటుందని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 10 నెలల్లోనే 57,924 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని వివరించారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇన్నీ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం దేశంలోనే లేదని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు త్వరలోనే 1.20 కోట్ల చీరలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకే.. పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 29,550 పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం.. ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అదే విధంగా రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశామని.. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు సైతం పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో బిల్లు పెట్టామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారా చేసిందన్నారు. కానీ తాము దుబారా ఖర్చులు తగ్గిస్తూ.. అప్పులు చెల్లిస్తున్నామని చెప్పారు. నిత్యవసర ధరల నియంత్రణలో దేశంలోనే ముందున్నామని చెప్పారు. జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే తెలంగాణ ముందుందని గుర్తు చేశారు. ఇక ఇసుక విక్రయంలోనే రోజు వారీ ఆదాయం రూ. 3 కోట్లు పెరిగిందన్నారు. అబద్దాల పునాదులపై తాము ప్రభుత్వాన్ని నడపట్లేదన్నారు. దేశంలోనే ఇప్పటి వరకు ఎక్కడా కులగణన జరగలేదని గుర్తు చేశారు. దేశమంతా కుల గణన జరగాల్సిన అవసరం ఉందని.. దాని ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఒకప్పుడు నోటిఫికేషన్ల కోసం రాష్ట్రంలో ధర్నాలు జరిగేవన్నారు. గత పదేళ్లలో ఒక్క గ్రూప్-1 పరీక్ష సైతం నిర్వహించలేదని గుర్తు చేశారు. ఇక రూ.6 వేల కోట్లతో ఇలాంటి పథకాన్ని ఎవరూ ప్రారంభించలేదన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 5 వేల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో ఫలితాలు పారదర్శకంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తెర మీదకు తీసుకు వచ్చింది. దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల వరకు రాయితీతో రుణాలు అందిస్తుంది. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు మంజూరు చేస్తారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో రుణాలు అందజేయనుంది. ఈ పథకంలో దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు ఏప్రిల్ 5వ తేదీ. ఏప్రిల్ 6 నుంచి మే 31 వ తేదీ వరకు దరఖాస్తులను పరిశీలిస్తారు. జూన్ 2 వ తేదీన రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది.

**ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ నాయకులతో ప్రధానిని కలిసేందుకు అపాయింట్ మెంట్ కోరుతూ ఆ లేఖ రాశారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో రెండు బిల్లులు ప్రవేశ పెట్టారు. ఆ రెండు బిల్లులు అమోదం పొందాయి. ఈ నేపథ్యంలో బిల్లులకు కేంద్రం మద్ధతు కోరేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో విజ్ఞప్తి చేశారు.

# మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలి

### మల్కాజిగ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మార్చి 17 :** మచ్చ బొల్లారం హిందూ సమశానవాటిక సమీపంలోని డంప్ యార్డ్ సమస్యపై నిరసన తెలుపుతున్న జేఏసీ సభ్యులను కలిసిన నాయకులు, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే, పరిసర కాలనీల ప్రజలను కలిసి, సమస్యను పూర్తిగా వివరించారు. ఈ డంప్ యార్డ్‌ను అక్కడి నుంచి తరలించేందుకు అల్వాల్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలను తహసీల్దార్ ద్వారా లిస్ట్ చేయించి, సంబంధిత అధికారులకు లేఖ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యను జిహెచ్ఎంసి కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ శ్రవణ్ గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ గారిని కలిసిన వారు: మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ గారు, మల్కాజిగిరి జాయింట్ కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్ గారు, డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ లక్ష్మణ్ గారు, అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ కిరణ్ గారు, సాయి అజిత్ గారు, నవీన్ చందర్ గారు, రాజేందర్ జీ గారు.

# నూతన సంక్షేమ సంఘానికి మద్దతు ఎప్పుడూ ఉంటుంది

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ కృషి కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎన్.సత్యనారాయణ గౌడ్ కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్, రాజ్ కుమార్, మాజీ అధ్యక్షుడు బైరీష్ గౌడ్, రామ్ రెడ్డి, మైస గౌడ్,కిషోర్ కుమార్, పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకువరం.-సీఎం సహాయ నిధి : మాజీ డిప్యూటీ మేయర్

**కుత్బుల్లాపూర్ - మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మంజూరు చేయించిన 37,500/- రూపాయల విలువగల సీఎం సహాయనిధి శివాని, రామచంద్రం లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,సీనియర్ నాయకులు రవి కాంత్ గార్ల చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.



# అక్రమ నిర్మాణాలపై టీపీఓ ఉక్కుపాదం..!?

- ప్రభుత్వ ఆదాయానికి గండి పెడితే వాత పెట్టుడే
- అనుమతులు లేకుంటే నేలమట్టం చేసుడు ఖాయం
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే... తస్మాత్ జాగ్రత్త....!?
- ఇక సహించేదే లేదంటూ హెచ్చరికలు జారీ చేసిన దమ్మాయిగూడ మున్సిపల్ టిపిఓ అధికారిణి



శ్రీదేవి..!

**దమ్మాయిగూడ మార్చి17,(నవభూమి న్యూస్):** గత కొన్ని రోజులుగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై చర్య తీసుకోవాలని నవభూమి దినపత్రికలో అనేక కథనాలను ప్రచురించింది. ఈ కథనాలతో దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని శ్రీదేవి దృష్టికి తీసుకువచ్చింది. వెంటనే మేడం టిపిఓ కమిషనర్ కు విన్నవించి, కమిషనర్



ఆదేశాలతో... కథన రంగంలో నికి దూకింది . ఇంకేముంది అక్రమ షెడ్ నిర్మాణాల భరతం పట్టింది. టి పిఓ అధికారిణి అంటే అంత తమాషాలు అను కున్నారా!? సహించినన్ని రోజులు సహించాను! ఇక గీత దాటితే వాతే అన్నట్టుగా టిపిఓ శ్రీదేవి మేడం అసలు స్వరూ పాన్ని బయటపెట్టింది. సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో అక్రమాలను ఇట్టే పసిగట్టి వెంటనే వాటన్నింటిని నేలమట్టం చేసింది. అదిరేది లేదు? బెదిరిస్తే బెదిరిది లేదు? కాసులకు కక్కుర్తి పడేదే లేదు? అన్నట్టుగానే నవభూమి దినపత్రిక కథనానికి స్పందించిన దమ్మాయిగూడా టిపిఓ శ్రీదేవి మేడం తీసుకున్న చర్యకు స్థానికులు హర్షధ్వానాలు వ్యక్తం చేస్తున్నారు. టిపిఓ శ్రీదేవి మేడం తీసుకున్న చర్యకు పలువురు అధికారులు ఆమెను ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ అధికారిణి అంటే చిన్న చూపు కాకుండా టి పిఓ అంటే ఎలా ఉండాలో నిర్వచనాన్ని ఇచ్చింది అంటూ స్థానికులు ఆమెను పొగడ్తలతో ముంచేత్తారు

# అలియాబాద్ గ్రామంలో ఘనంగా చిత్తాలమ్మ జాతర

- గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డికి ఆలయ కమిటీ సన్మానం





**శామీర్‌పేట, మార్చి 17 (నవభూమి ప్రతినిధి) :** అలియాబాద్ గ్రామంలో కొలువైన శ్రీ చిత్తారమ్మ దేవి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తెల్లవారుజాము నుండి ఆలయంలో అమ్మవారికి దేవత హెూమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొలువైన భక్తులకు కొంగుబంగారంగా భావించే చిత్తారమ్మ దేవి జాతర కన్నుల పండుగగా జరుగుతుందన్నారు. చిత్తారమ్మ దివ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలపై అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి చెరువులు నిండి రైతులు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. చిత్తారమ్మ ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి
- ఐఎన్టియుసి ఎస్‌డబ్లుయు పట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక





**ఇబ్రహీంపట్నం, మార్చి 17 (నవభూమి ప్రతినిధి):** కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యునియన్ కార్పొరేషన్ ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఎస్ డబ్లుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు జి అబ్రహం, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి ల సమక్షంలో సోమవారం ఈ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో ఐఎన్టియుసి జండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ డిపో కార్మికులకు ఐఎన్టీయూసీ అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు కార్మిక చట్టాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పోరాడుతోందని చెప్పారు. ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం డిపో గౌరవ అధ్యక్షులుగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్, డిపో అధ్యక్షులుగా ఎండీ సిరాజ్, కార్యదర్శిగా పరమేష్, కోశాధికారిగా బాలకిషన్, మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ కల్పన, సహ కార్యదర్శులుగా పి సునీత, జోనల్ కమిటీ సభ్యులుగా యాదగిరి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్, శ్యామ్ లాల్, సొప్పరి రవికుమార్, ఐఎన్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లాటీ భాస్కర్, నాయకులు తోట మనోజ్, సాయికుమార్, అశోక్ పాల్గొన్నారు

# అధికార ప్రతిపక్ష పార్టీల మధ్యన మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్ వివాదం

■ దుర్వాసనతో భరించలేక కాలనీవాసులు ఆందోళన

■ అనుమతి లేకున్నా నిర్మాణాలు చేపడుతున్న సంస్థ

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి , మార్చ్ 17 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం సర్వేశుని గుట్ట వద్ద స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ వివాదంగా మారింది . గత రెండు రోజులుగా అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల ధర్నాలతో సమస్య చర్చనీయంగా మారింది . మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి , వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి డంపింగ్ యార్డ్ చెత్త వద్దనే కాలనీవాసులకు ధర్నాకు దిగడంతోపాటు నిరాహార దీక్ష ప్రారంభించారు. గత కొంతకాలంగా మచ్చ బొల్లారం సర్వేషుని గుట్ట వద్ద హిందూ స్మశాన వాటిక సుమారు మూడు ఎకరాల పైచిలుకు ఖాళీ స్థలంలో అల్వాల్ ప్రాంత చెత్తను వేస్తున్నారు. అక్కడే చెత్తకు సంబంధించిన గోడౌన్లు కూడా ఏర్పాటు చేశారు . ఇండ్ల నుండి తీసుకువచ్చిన చెత్తను తడి చెత్త పొడి చెత్త తో పాటు ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, ప్లాస్టిక్ బాటిల్లు , ఇతర వస్తువులను వేరువేరుగా చేసి గోడౌన్లుగా నింపుతున్నారు . కొంతకాలం తర్వాత వాటిని తరలిస్తున్నారు. కాలనీలో ఈ గోడౌన్ లో ఉన్న కారణంగా ప్రతిరోజు దుర్గంధం వెదజల్లుతుంది దీనితో స్థానికులు రకరకాలు జబ్బులకు గురవుతున్నారు. దీంతో సుమారు 40 కాలనీవాసులు జేఏసీగా ఏర్పడ్డారు . వారు అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి , అల్వాల్ తహసీల్దార్ అశోక్ కుమార్ కు, స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి చెత్త డంపింగ్ కేంద్రాన్ని తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల తాత్కాలికంగా ఉన్న షెడ్లతోపాటు శాశ్వతంగా చెత్తని ఇక్కడే విడివిడి చేసే కేంద్రంగా పూర్తిస్థాయిలో భవన నిర్మాణం చేపట్టాలని రాంకీ సంస్థ పనులు ప్రారంభించారు. దీంతో ఒక్కసారిగా కాలనీవాసులు లెక్కిపడి ఆందోళనకు దిగారు . ఆదివారం కూడా ధర్నా నిర్వహించడంతోపాటు అక్కడే టెంట్ వేసుకుని దీక్ష చేపట్టారు . ఆదివారం రాత్రి పోలీసులు వారి దీక్షను భగ్నం చేసి టెంట్ ను తొలగించారు . దీనికి స్పందించిన స్థానికులు సోమవారం ఉదయమే చెత్త డంపింగ్ సెంటర్ వద్ద మర్రి రాజశేఖర్ రెడ్డి శాసనసభ్యుల ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు. ఆ ప్రాంతం పూర్తిగా పోలీసులను మొహరించారు . ఇప్పటివరకు అధికారికంగా చెత్త డంపింగ్ సెంటర్ కు అనుమతి ఇవ్వలేదని అల్వాల్ తహసిల్దార్ కార్యాలయం స్పష్టం చేసింది . అల్వాల్ తహసీల్దార్ మరోచోట స్థలం కేటాయిస్తే చెత్త డంపింగ్ కేంద్రాన్ని మారుస్తామని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో మైనంపల్లి హనుమంతరావు మల్కాజ్గిరి శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఇదే సమస్య ఉత్పన్నమైందని ఆయన మాట్లాడి ఆరు మాసాల వరకు వాయిదా వేయాలని నిలిపివేశారని స్థానికులు తెలిపారు. రాంకీ సంస్థ ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా వారు వ్యవహరించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మచ్చ బొల్లారం చెత్త డంపింగ్ సెంటర్ ను వెంటనే తరలించాలిమచ్చ బొల్లారంలో ఉన్న చెత్త డంపింగ్ సెంటర్ ను మరో ప్రాంతానికి మార్చాలని ఇక్కడ వెదజల్లుతున్న దుర్వాసన దుర్గంధం వల్ల కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారని బిజెపి నాయకులు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

టిఆర్ఎస్ ఒకవైపు బిజెపి ఒకవైపు చెత్త డంపింగ్ కేంద్రం వద్ద శాశ్వత నిర్మాణాలు చేపట్టవద్దని బయట నుండి వేసే చెత్తను వేయవద్దని స్మశాన వాటిక స్థలాన్ని స్మశాన వాటికకు వదిలి వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మెడికల్ వేస్ట్ వెయ్యడం వలనే దుర్గంధం సమస్య మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు అల్వాల్ ప్రాంత చెత్త తో పాటు అల్వాల్ ప్రాంతానికి సంబంధం లేని మెడికల్ కాలేజీలకు ఆసుపత్రులకు సంబంధించిన వేస్ట్ ను తీసుకువచ్చి మచ్చ బొల్లారం లో వేయటం వలనే ప్రమాదం జరుగుతుందని దుర్వాసన దుర్గంధం వెదజల్లుతుందని మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు చెప్పారు

రెండు రోజులగా జరుగుతున్న విషయాన్ని పరిశీలించిన ఆయన స్పందించారు . గతంలో తాను కూడా ఇదే అంశాన్ని నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ధర్నా సందర్భంగా ముఖ్యమంత్రి సీఎం డౌన్ డౌన్ , అల్వాల్ డిప్యూటీ కమిషనర్ డౌన్లోడ్ అంటూ నినాదాలు చేయడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యకు రాజకీయ రంగు పూలుమావద్దని డౌన్ డౌన్లు కొట్టడం వల్ల పరిష్కారం కాదని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో నిరసనలు వ్యక్తం చేస్తారని హెచ్చరించారు. సమస్యకు పరిష్కార దిశగా చర్చలు ప్రతి చర్చలు ఉండాలని అని చెప్పారు .

మచ్చ బొల్లారం స్మశాన వాటికలో వేస్తున్న చెత్త డంపింగ్ సమస్య రాజకీయ రంగు పూలుముకుంటుంది . బలవంతంగా రాంకీ సంస్థ శాశ్వతంగా చెత్త వేసే కేంద్రాన్ని నిర్మిస్తే స్థానికులు అనేక రోగాలు జబ్బులో పాలు పడతారని ప్రతిరోజు దుర్గంధం దుర్వాసన వెలబడుతుందని 40 కాలనీల జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.









## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ - మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు దేవేందర్, సంజీవ్, రవీందర్, కిరణ్, పిఎసిఎస్ డైరెక్టర్లు మధుసూదన్, శ్రీనివాస్, కృష్ణ, దుండిగల్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, దుండిగల్ మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, యాదగిరి, పవన్, నాయకులు చందన్, కుమార్, వెంకటేష్, రమేష్, రవి, అరుణ్, సాయి, శేఖర్, పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కృషి చేస్తా : కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగాస్పందించారు.నియోజవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను సత్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ అంటేనే సంక్షేమం,కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి,కాంగ్రెస్ అంటేనే జీవన ఉపాధికల్పన అన్నారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు





## ఎల్లమ్మ గుడికి రూ 50 వేల ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 17 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఎల్లమ్మ గుడి స్థలానికి 50,000 రూపాయలు చందా ఇచ్చి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామంలో స్థానిక ఎస్సి కాలనీ లో %-%చిర్ర పంగ వాళ్లకు సంబదించిన ఎల్లమ్మ గుడి కి భూమి అవసరం నిమిత్తం, ఈ రోజ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి అడుగగా తక్షణమే స్పందించి భూమి అవసరానిక ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో ఫిర్యాదులు













**కుత్బుల్లాపూర్ - మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ - గాజులరామరం జంట సర్కిల్‌లోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం జంట సర్కిల్ లో జరిగిన ప్రజావాణి లో 130/132/131 డివిజన్లో రంగాబుజంగ్ దియాటర్ వెనుకాల అక్రమ షేడ్డు డివిజన్ జీడీ మెట్ల గ్రామంలో అక్రమ షేడ్డు, గణేష్ నగర్ నాలాపై అక్రమ నిర్మాణంవెంకటేశ్వర్ నగర్ అక్రమంగా బహూళ్ధుల భవన నిర్మాణం, సూరారం డివిజన్‌లో శివాలయం నగర్‌లో అనుమతులేని బహూళ్ధసుల భవన నిర్మాణ లోనై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని కూల్చి వేయాలినీ డిమాండ్ చేశారు.జగద్గిగుట్ట మగ్దుంనగర్ నుంచి హైటేన్ష వైర్ల మార్గంలో హెచ్ఎంటి పైపులైను రోడ్డులో లింకు రోడ్డు చేయాలనీ ఐఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి గూడ అయిలయ్య గాజులరామారం డిప్యూటి కమీషనర్ వినతిపత్రం అందజేశారు. జగద్గిరిగుట్టలో పార్క్‌ను అభివృద్ధి చేయాలనీ వినతిపత్రం అందజేశారు

# వడ్డెర కమ్యూనిటీహాల్ నిర్మించాలి

**మేడ్చల్ (నవభూమి బ్యూరో )** అఖిల భారత వడ్డెర సంగం రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు దండగల ఎల్లాస్వామి నేత్రుత్వంలో వడ్డెర సంగం కమిటీ హాల్ గురించి కలెక్టర్ ని కలవడం జరిగింది నిజాంపేట్ మునిసిపాలిటీ లో దాదాపు 5వేల వడ్డెర కుటుంబాలు నివసిస్తున్నాయి మాకు వడ్డెర కమిటీ హాల్ లేనందున ఈరోజు కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అఖిలభారత వడ్డే సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుండుగులు ఎల్లో స్వామి తెలిపారు





# సామాన్యులు మోసపోయాక ప్రభుత్వ భూములను కాపాడుతారా?

■ ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్






**మేడ్చల్- (నవభూమిబ్యూరో )** మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో నేడు సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పొట్రు ని కలిసి గాజులరామారంలో కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర అయినప్పటికీ గాజులరామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ గారికి వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని,అదేవిధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైనటువంటి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని,చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు

# నిజాంపేట్ కార్పొరేషన్‌లో మినీ స్టేడియం కోసం

# 5 ఎకరాల స్థలం కేటాయించండి: ఆకుల సతీష్






**కుత్బుల్లాపూర్ - మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు నాలుగు లక్షల పైచిలుకు జనాభా గల కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగస్తులు వ్యాపారులు చదువుకున్నవారు దేశం మొత్తం నుంచి ఈ ప్రాంతంలో నివాసం ఉన్నారు. శని ఆదివారాలు పిల్లలుపెద్దలు క్రీడాకారులు ఆడుకోవడానికి మరియు శారీరక వ్యాయామం కోసం ఎలాంటి ఆట స్థలం లేకపోవడం వల్ల ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో మినీ స్టేడియం ఏర్పాటు చేసుకోవడం కొరకు 334/186లో స్థలం కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది, దీనికి వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా సర్వేనెంబర్ 454, 323 దుండిగల్ లావణ్య పట్టా భూముల్లో అక్రమంగా గెస్ట్ హౌస్ నిర్మాణదారులపై గతంలో నామమాత్ర పు చర్యలు తీసుకున్న మళ్లీ అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ భూమి బోర్డు తొలగించడంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మరియు మూడు గెస్ట్ హౌస్ తక్షణమే చేసి 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోండి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేయడం మరియు 166/9, బరంపేట్ లో సరైన ఎన్ఓసి లేకుండానే, సర్వే నెంబర్ 166/1 చెరువు వద్ద విలువైన ప్రభుత్వము అక్రమంగా ఎలాంటి రెవెన్యూ ఎన్ఓసి లేకుండా ఆక్రమించుకోవడం, చర్యలు తీసుకోవాలని యూత్ తక్షణమే ప్రభుత్వ భూమి 5 ఎకరాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా, నిజమైన రైతులు 166 సర్వే నెంబర్లు చిన్న చిన్న వ్యవసాయ అవసరాలకు నిర్మిస్తే కూల్చివేసి నోటీసులు ఇచ్చిన దుండిగల్ ఎంఆర్ఓ ద్వంద వైఖరి పై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అమలేశ్వరి ,అరుణ్ రావు, ఎల్ల స్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనకు నిదర్శనం ప్రజావాణి

■ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి17:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటున్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జలమండలి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ల పరిధిలో గల సమస్యలు, మంజీర పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులపై జీఎం, డీజీఎం, ఇతర అధికారులతో జగదీశ్వర్ గౌడ్ చర్చించారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జలమండలి జనరల్ మేనేజర్ కు జగదీశ్వర్ గౌడ్ వినతిపత్రం అందజేశారు.

# రాజకీయ భిక్ష పెట్టిన బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు తీయించి వేయడం దుర్మార్గం

## బీఆర్ఎస్ నాయకులు సిందం శ్రీకాంత్



**కూకట్‌పల్లి, మార్చి 17, (నవభూమి ప్రతినిధి) :** నార్నె శ్రీనివాస్‌కి కార్పొరేటర్ టికెట్ ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టిన బి.ఆర్.ఎస్ పార్టీ ఫ్లెక్సీలు తీయించి వేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ నాయకులు సిందం శ్రీకాంత్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు హైదర్ నగర్ లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చెయ్యగా కూకట్ పల్లి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారని, ఇఫ్తార్ విందుకి వేల సంఖ్యలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారని, ఇది చూసి ఓర్వలేక, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి ఇఫ్తార్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కనీసం ఒకరోజు కూడా లేకుండా తీయించి వేయడం దుర్మార్గం అని అన్నారు. నార్ని శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా అడ్డగుట్టలో నీ తన ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ నెల రోజులు అయినా కూడా అధికారులు తొలగించలేదన్నారు. ఈ విధంగా అధికార పార్టీ నాయకులకు మున్సిపల్ సిబ్బంది వత్తాసు పలకడం సరికాదని అయిన విమర్శించారు. దురుద్దేశపూర్వకంగా అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి తీయించి వేయడం నార్నే శ్రీనివాస్ కి తగదని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో నార్ని శ్రీనివాస్ కి రాజకీయ సన్యాసం తప్పదని, సరైన సమయంలో సరైన విధంగా ప్రజలు బుద్ధి చెప్తారని సిందం శ్రీకాంత్ హెచ్చరించారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - మార్చి 17(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ రంజాన్ మాసం సందర్బంగా సయ్యద్ షఫీ మరియు అఫ్జాల్ గార్లు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతన్న మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు అభినందనీయం రంజాన్ మాసంలో కటోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు ఇఫ్తార్ విందులో సోదరా భావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచు తుందంటారు చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సజీవ రెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎమ్.డి లాయక్, మొయిన్, గఫ్ఫార్, జమీర్, ఐమధ్, కాలీమ్, రహీమ్, అమీర్ అలీ, అజామ్, నరేష్, అజయ్, మహిళ నాయకురాలు ఫరీన్ ఖాన్ పాల్గొన్నారు

# దీన్ దయాల్ నగర్ అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు

**కూకట్‌పల్లి, మార్చి 17, (నవభూమి ప్రతినిధి) :** దీన్ దయాల్ నగర్‌లో అఖండ విజయాన్ని సాధించారు. ప్రెసిడెంట్‌గా విజయ భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా హరిప్రసాద్ నాయుడు లు ఎన్నికయ్యారు. అఖండ విజయం సాధించిన వారిని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ గెలుపు కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి అధ్యక్ష కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు శివ చౌదరి మట్లాడుతూ దీన దయాళ్ నగర్ అఖండ విజయం తో యువనాయకులు బండి రమేష్ కు చిరు కనుక ఇచ్చినట్లైందన్నారు. యువ నాయకులను తయారు చేస్తున్న బండి రమేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.





# మల్టీ డిసిప్లినరీ విధానంతో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించగలరు

■ **జేఎన్టీయూ హెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి**

**కూకట్‌పల్లి, మార్చి 17, (నవభూమి ప్రతినిధి) :** మల్టీడిసిప్లినరీ విధానం అనుసరించడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించగలరని జేఎన్టీయూ హెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్టీయూ హెచ్ గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకడమిక్ నెట్‌వర్క్2025 కింద రసాయన, బయోసెన్సార్లలో నానోమెటీరియల్స్ పై ప్రత్యేక కోర్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు జేఎన్టీయూ హెచ్ రెక్టర్ డా. విజయ్ కుమార్ రెడ్డి, యూఎస్ఏ ఎలిజబెత్ యూనివర్సిటీ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. బిజేంద్ర కుమార్, జేఎన్టీయూ హెచ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. నరసింహ రెడ్డి, గ్లోబల్ లోకల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.హేమలత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్న రంగాలలో పరిశోధనలు చేయడానికి వెనుకాడకూడదని అన్నారు. సీఓ, ఎన్ఓ2, హెచ్ 2. ఎల్పిజీ వంటి వాయువుల గుర్తింపు స్వీట్ గ్లూకోస్, నాన్-ఎంజైమాటిక్ సెన్సింగ్ పద్ధతులు, గ్రాఫీన్, కార్బన్ నానోట్యూబ్ వంటి పదార్థాల వినియోగం, ప్రయోగశాలలు, సౌకర్యాలు అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రయోగశాలలు రాత్రి 9 గంటల వరకు తెరిచి వుంచి, శాస్త్రవేత్తలతో నేరుగా చర్చలు జరిపే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్‌లో చదివి, ఆ తర్వాత అమెరికాలో నాసా ప్రాజెక్ట్ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ పరిశోధనలు చేసిన తన అనుభవాన్ని విద్యార్థులతో ఆయన పంచుకున్నారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 50 మంది విద్యార్థులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా పరిశోధన పత్రాల సిద్ధం, థీసిస్ ప్రాజెక్ట్ అబ్స్ట్రాక్ట్ రచన వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు












# స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా సహకారంతో పరీక్షా సామగ్రి పంపిణీ

**మహబూబాబాద్ టౌన్, మార్చి 17, నవభూమి:** తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (యుఎస్ఏ) సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జెడ్‌పిహెచ్‌ఎస్ కంబాలపల్లి పాఠశాలలో 71 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు స్ఫూర్తి సొసైటీ వివిధ రకాల సహాయం అందిస్తోందని, పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ సామాగ్రి, టై బెల్టులతో పాటు ఈ సారి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్పనర్లు, స్కేల్స్‌ను అందించి విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్న సంస్థ ప్రయత్నాలను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహాయం అందించడమే తమ లక్ష్యమని, పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండి, ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో



చదివే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారి ఉన్నతికి తోడ్పడటంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలకు బాగా తయారై మంచి మార్కులు సాధించి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సభ్యులు నెలకుర్తి ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సోహెన్ బీ, ఉప్పలయ్య, కె. శ్రీనివాస రావు, తిరుపతి శిభా రాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, కృష్ణమూర్తి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, వీరభద్రం, యుగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.